

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 11 డిసెంబర్ 2022 పేజీలు : 04


# జగన్ లాంటి ముఖ్యమంత్రి దేశంలోనే లేరు..!

- క్రమశిక్షణ తప్పితే ఎవరిపైనైనా చర్యలు తీసుకునేందుకు వెనుకాడం
- ఉరవకొండ పార్టీలో విభేదాలు, సమావేశం జరిగిన తీరు బాధాకరం
- రాష్ట్ర మంత్రి, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- రసాభాసగా సమావేశం, రెండు నిమిషాల్లో ముగించిన మంత్రి



ఉరవకొండ నియోజకవర్గ వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఇచ్చిన 98.44శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరని ఆ ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎన్.జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ వైసీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం పట్టణంలోని రాయంపల్లి రోడ్డులోగల సత్యం కన్వెన్షన్ హాల్‌లో మంత్రి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరుగగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నియోజకవర్గ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, యువనేతలు వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమరెడ్డి, వై.నిఖిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు మంచి వాతావరణం నెలకొందని అభివృద్ధి, సంక్షేమం సమంగా పరుగులు పెడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా సమావేశం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేస్తూ పార్టీ పరంగా ఏ సమస్యలున్నా, భేదాభిప్రాయాలున్నా, అభివృద్ధిపైన ఏ సమస్యలున్నా జిల్లా ఇంచార్జ్ మంత్రిగా, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్‌గా తాను అందుబాటులో ఉంటానని తన దగ్గరకు వచ్చి మాట్లాడవచ్చన్నారు. విభేదాలు పక్కనబెట్టి జగన్ నిర్ణయించిన అభ్యర్థిని ఉరవకొండలో గెలిపించాలని ఇందుకోసం పౌరుషంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉరవకొండ సమావేశం జరిగిన తీరు బాధాకరమన్నారు. కాగా పార్టీలో అందరూ క్రమ శిక్షణతో ఉండాలని అలా లేకపోతే ఎవరిపైనైనా చర్యలు తీసుకునేం దుకు వెనుకాడమని బలాబలాలను తెలుసుకునేందుకు మిగతా 2 లో

# ఒక్కరే ఉండాలని అనుకోవడంతోనే ఉరవకొండలో ఓడిపోయాం..!

- సమావేశాల్లో ఉపన్యాసాలతో సరిపెడుతున్నారు..కార్యకర్తలకు అన్యాయం జరుగుతోంది
- టీడీపీను ఓడించేందుకు ఎమ్మెల్యే స్థానానికి సరైన అభ్యర్థిని సీయం జగన్ ప్రకటించాలి
- పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి అసమ్మతి గళం



సమవేశంలో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డిను వారిస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నేనొక్కడినే ఉండాలని ఒక నాయకుడు కోరుకోవడంవల్లే గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉరవకొండలో వైసీపీ ఓడిపోయిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి తన సోదరుడైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. పట్టణ శివారు రాయంపల్లి క్రాప్‌వద్దగల సత్యం కన్వెన్షన్ హాల్‌లో శనివారం వైసీపీ ఉరవకొండ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరుగగా రాష్ట్ర మంత్రి, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ పరిశీలకులు శ్రీనివాసులు, యువ నేతలు వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమరెడ్డి, వై.నిఖిల్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సమావేశంలో వై.మధుసూదన్‌రెడ్డి ఎవ్వరూ ఊహించని రీతిలో అసమ్మతి గళం విప్పడంతో సమావేశంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. పోటాపోటీ నినాదాలు, అరుపులు, కేకలతో సమావేశ ప్రాంగణం ఒక్కసారిగా వేడెక్కింది. వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ బలంగా ఉందని, ఐకమత్యం లేకనే మనం ఒక్కసారి మాత్రమే ఇక్కడ గెలిచామన్నారు. ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను సమీక్షించుకోక పోవడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఎప్పుడు ఎక్కడ ఏ సమావేశం జరిగినా ఉపన్యాసాలు చెప్పి వెళ్లిపోవడంతప్ప కార్యకర్తల గూర్చి, వారి సమస్యల గూర్చి పట్టించుకోవడం లేదన్నారు. పార్టీ రాష్ట్రంలో 175 సీట్లు గెలవాలంటే ఉరవకొండలో సరైన అభ్యర్థి ఉండాలన్నారు. ఉరవకొండలో టీడీపీ ఓడించాలంటే ముఖ్యమంత్రి ఇప్పటికైనా సరైన అభ్యర్థిని బరిలో దింపాలని కోరుతూ ప్రసంగాన్ని ముగించారు. దీంతో సమావేశానికి అధ్యక్ష స్థానంలోవున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మాటలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. దీంతో మళ్లీ వై.మధుసూదన్‌రెడ్డి మైకు తీసుకొని మాట్లాడేందుకు యత్నించగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పైకిలేచి వారించి ఆయన చేతిలోంచి మైకును తీసుకున్నారు. చివరిగా మాట్లాడిన మంత్రి పెద్దిరెడ్డి పార్టీలో ఎవరు క్రమశిక్షణ తప్పినా చర్యలు తప్పవన్నారు. కార్యకర్తలను ఎవరూ రెచ్చగొట్టవద్దని హితవు పలికారు.

# 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175 / 175 లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- ఎన్నికల హామీలు 98.44 శాతం అమలు చేశాం
- కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలి
- చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం
- కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

2024 సార్వత్రిక ఎన్నికల్లో 175/175 ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఆ దిశగా ముందుకు వెళ్లాలని రీజనల్ కో ఆర్డినేటర్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు 98.44 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కార్యకర్తల్లో చిన్నచిన్న అభిప్రాయబేదాలు వుంటే పరిష్కరిస్తామన్నారు. శనివారం స్థానిక కొనకొండ్ల రోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన మిగతా 2 లో



మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

# తోపుదుర్తిలో ఆడబిడ్డలకు ఒడి బియ్యం కానుక అందజేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు





వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు

**ఆత్మకూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో ఈ నెల 7 నుంచి 9 వరకు బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరి గాయి. ఎమ్మెల్యతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం గ్రామ మహిళలకు, పెళ్లిళ్ల చేసుకుని ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తోపుదుర్తి గ్రామ ఆడబిడ్డలకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు వడి బియ్యంకానుక అందజేశారు. మూడు వేలమంది మ హిళలకు ఒడి బియ్యం పోసి పసుపు కుంకుమ పెట్టి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోపుదర్తి గ్రామంలో పండగ వాతా వరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపు దుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ డిఓలతో చేరిన 87 మంది హోంగార్డులను ఉద్యోగం నుంచి తొలగింపు



అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

**అనంతపురం క్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లాలో నకిలీ డిఓలతో 87 మంది హోంగార్డులుగా చేరడంపై అనంతపరం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ తెలిపారు. 2014-2019 సంవత్సరాల మధ్య కాలంలో చిత్తూరు జిల్లాలో నకిలీ డిఓలు సృష్టించి 87 మంది హోంగార్డులుగా చేరి విదులు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిషాంత్ రెడ్డి ఆధ్వర్యంలోపూర్తిస్థాయి విచారణ జరిపించడం జరిగింది. కొంత మంది వ్యక్తులు నకిలీ డిఓలు సృష్టించి ఈ 87 మందిని హోంగార్డులుగాచేర్పించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

ఈ ఘటనకు బాధ్యులైన వారిపై సిఆర్ నెం.185/2022, యు/ఎస్ 420, 419, 409, 468, 468, 471 ఆర్/డబ్ల్యూ 120 (బి) ఐపిసి సెక్షన్ల క్రింద క్రిమినల్‌కేసు నమోదు చేశారు. తదుపరి చర్యలకు సిద్ధమయ్యారు.

అక్రమంగా హోంగార్డులుగా చేరిన 87మందిని ఉద్యోగంనుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అక్రమంపై మరింత లోతుగా దర్యాప్తుచేపట్టి అసలు విషయాలు బయటికి తీయాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వైరిషాంత్‌రెడ్డికి డిఐజి సూచనలు జారీ చేశారు.

## ధర్మస్థలం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో...

# చిన్నముష్టూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కుటుంబం దుర్మరణం

-కారును ఎదురుగా వచ్చిన ప్రైవేటు బస్సును ఢీకొనడంతో ప్రమాదం

-భార్యా భర్తతోపాటు మూడేళ్ల వయసుగల చిన్నారి మృత్యువాత



ప్రమాదంలో మృతి చెందిన మాసినేని



శ్రీకాంత్ , మృతి చెందిన ప్రతీక్ష , మృతి



చెందిన చిన్నారి గమ్య

**ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కర్నాటక రాష్ట్ర ధర్మస్థలం సమీపంలో నెల్లికార్‌వద్ద శనివారం ఉదయం 7 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు మిగతా 2 లో

# రేపటి విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

అనంతపురం అసెంబ్లీ, నియోజకవర్గ వైసీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దామని అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మంత్రిపెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్న వైసీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఈ నెల 12న నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు గుత్తిరోడ్డులోని విద్యుత్ కళాభారతిలో నిర్వహించే ఈ సమావేశానికి వైసీపీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు వివిధ కార్పోరేషన్ చర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు అంతా హాజరు కావాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



02ATP27_02ATP27.qxd 10-12-2022 PM 10:34 Page 1



## ఇసుక వ్యాపారానికే ఓట్లు వేశామా..? ఉమా మహేశ్వరనాయుడు



ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం బైరవాని తిప్ప గ్రామ పంచాయితీలోబైరవాని తిప్ప, పోలేపల్లి గ్రామాల్లో వర్షంలోనే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పోలేపల్లి మండలం కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర ంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉషాశ్రీచరణ్ యదేచ్ఛగా ఇసుక వాయపారం చేయడానికే ఓట్లు వేశామా అని కళ్యాణదుర్గం నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. గతంలో తేదేపాపాలనలో రైతాంగానికి, విద్యార్థులకు, మహిళలకు అందించిన సాయంతో పాటు అభివృద్ధి చేసి ఎన్నోపనులను వివరించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషాశ్రీచరణ్‌ను కేవలం ఇసుక వ్యాపారం చేయడానికి మనం ఓట్లువేసి గెలిపిచుకున్నామా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బైరవాణితిప్ప గ్రామ పంచాయితీ ప్రజలు, తెలుగుదేశం పార్ట్ీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలారి సన్నక్కమ్మ అనారోగ్యంతో మృతి



నివాళులు అర్పిస్తున్న టీడీపీనేతల ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి (24 వార్డు) తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తలారి సన్నక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ తెలుగు దేశం పార్టీ అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఉమా మహేశ్వరనాయుడు



నూతన వధువరులతో టిడిపి నేత ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని ముద్దినాయని పల్లి గ్రామ తెదేపా నాయకులు గాలి నరసింహులు ఆహ్వానం మేరకు ఆయన కుమారుడు మహేంద్ర వెడ్స్ మాధవి వివాహానికి గొల్ల శ్రీ ఆంజినేయస్వామి దేవాలయంలో హాజరై వధువరులను కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, టీడీపీనేతలు ఆశీర్వదించారు.

## 40 సంవత్సరాల సమస్యను పరిష్కరించిన వైఎస్ఆర్‌సిపి సీనియర్‌నాయకులు ఎల్.లోకేష్



అడ్డంగాఉన్న గృహాన్ని తొలగించిన దృశ్యం

**బొమ్మనహాళ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలపరిధిలోని గోవింద వాడగ్రామంలో 50 గృహాలకు సంబంధించిన వీధిలో అడ్డంగా నిర్మించిన గృహాన్ని తొలగించి 50 గృహాలకు దారి ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. 8వ వార్డులో గత 40 సంవత్సరాల నుంచి రస్తాకు అడ్డంగా నిర్మించుకున్న వారిని, 50 గృహాల వారిని సమావేశం ఏర్పాటుచేసి వారందరి అభిప్రాయాల మేరకు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఎల్.లోకేష్ సామరస్యంగా పరిష్కరించినట్లు వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్ తెలిపారు. గతంలో ఎన్ని పార్టీలు వచ్చినా ఎంత మంది నాయకులు వచ్చినా వారి ప్రయోజనాలకు మాత్రమే పనిచేశారు కానీ, ప్రజలను పట్టించుకోకుండా కాలయాపన చేశారు కానీ వైకాపా నాయకులు ఎల్ లోకేష్, 50 కుటుంబాలకుఉపయోగపడే రహదారిని పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంలోగ్రామ సర్పంచు భర్తవన్నూరుస్వామి, తిప్పేస్వామి, కలందర్, స్కూల్‌కమిటీ అధ్యక్షులు గురులింగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తడిసి ముద్దైన వరి ధాన్యం



కుప్పవేసిన వరిధాన్యం తడిసి ముద్దమైన ధాన్యం

**బొమ్మనహాళ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలపరిధిలోని పలు గ్రామాలలో రైతులు తుంగ భద్ర ఆయకట్టు కింద సాగు చేసిన వరి, మొక్క జొన్న, పత్తి, మిరప పంటలు అకాల వర్షాలకు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల నోటికి అందకుండాపోయాయని తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేస్తారని మదన పడుతు న్నరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ఒకవైపుకోతకు సమీపంలో ఉన్నపంట సైతం అకాల వర్షాలకు నేల వాలిందని రైతులను ప్రభుత్వం వెంటనేఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో వేలాదిఎకరాల్లో సాగు చేసిన పంటలు చేతికి అందలేదని, తడిసి ముద్దయ్యాయని, పెట్టిన పెట్టుబడులు అప్పులు చేశామని చివరికి అప్పులే మిగులుతాయేమోనని ఆవేదన వ్యక్తం చేశారు.

## కళ్యాణదుర్గంలో కొత్త సమీకరణలకు తెర లేపిన ఇన్‌చార్జ్ మంత్రి పర్యటన..?

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

రీజనల్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గాల సమీక్షలో భాగంగా మొట్టమొదట కళ్యాణదుర్గంకే రావడంపై స్థానిక కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా అనుమానాలకు కూడా తావిస్తోంది. పెద్దిరెడ్డి పర్యటన సందర్భంగా గెలిచిన తరువాత మొట్టమొదటి సారిగా కళ్యాణదుర్గంలో ఎంపిరంగయ్యపాలుపంచుకున్నారు. ఒక కార్యక్రమంలో అదీ మంత్రి స్వగృహంలో.. ఈ ఇద్దరి మధ్య ఎలాంటి వైరం అనేది జిల్లా మొత్తం తెలుసు. అయినా రంగయ్య ఇంటికి రావటం వెనుక కారణం పెద్దిరెడ్డి ఆదేశాలు అంటూ, కళ్యాణదుర్గంలో నీకు టికెట్‌కావాలి అంటే అక్కడ సిట్టింగ్‌ను నువ్వు కలుపుకుని వెళ్లాలని అని సూచించిన కారణంగానే రంగయ్య ఒక మెట్టు దిగి మంత్రి ఇంటికి వచ్చారని పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా ఆ సంకేతాలు ఇచ్చారని, మంత్రికి దగ్గర ఉన్న వారి నుంచి గుసగుసలు వినిపించాయి. పార్లమెంట్‌లో అందునా లోక్ సభలో వైసీపీ తరుపున గట్టిగా గొంతు వినిపించే వారు లేరు 22 మంది ఎంపిలు ఉన్నా అందరికీ భాష సమస్య ఉండగా అటు టిడిపిలో గల్లా, రామ్మోహన్ ఇద్దరూ అనర్గలంగా మాట్లాడుతూ.. టీడీపీ ప్రతిష్ట పెంచుతూ ఉన్నారు. బహుభాష ప్రావీణ్యం ఉన్న మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను హిందూపురం నుంచి ఎంపిగా పంపి ఆమె సేవలను జాతీయస్థాయిలో వాడుకోవాలని పార్టీ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే రంగయ్య కళ్యాణదుర్గం నుంచి పోటీ చేయడం ఖాయమే. కాగా ఈ ప్రచారను అడ్డుకునేందుకు ఇక్కడ ఉన్న కొన్ని నెలలు అయినా కేడర్‌నుతిప్పుకునేందుకు మంత్రి శిభిరం రంగయ్యనే ఉషాశ్రీ చరణ్ మళ్లీ గెలుస్తారని చెప్పినట్టు ప్రచారం చేస్తున్నా వాస్తవంలో రంగయ్య అలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## నూతన వధువరులను దీవించిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



వధువరులను దీవిస్తున్న మాజీ మంత్రి కాలవ

**బొమ్మనహాళ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిధి లోని దేవగిరి గ్రామంలో మాజీ ఎంపిటిసి మెంబర్ అప్పారావు కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నూతన వధువరులను దీవించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగేపల్లి శివసాయిబాబా, టిడిపి నాయకులు కాంతారవు, చంద్రహాస్, కొత్తపల్లిమల్లికార్జున, అరే సముద్రం తిప్పేస్వామి, గ్యాస్‌గోవిందు, మండల కన్వీనర్ బలరామిరెడ్డి, ఎల్‌బి నగర్ ధనుంజయ, ఎర్రగుంట్ల వెంకటేషులు, మండల యువ రైతు అధ్యక్షులు రాము, మోహన్, చలపతి, ఉంతకల్లుసులేమాన్, నాయుడు, నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు, పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి మెంబర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

**-చంద్రబాబునాయుడు ప్రకటనతో ముస్లిం, మైనార్టీల హర్షం**



హర్షం వ్యక్తం చేస్తున్న ముస్లిం, మైనార్టీ సోదరులు

**గోరంట్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముస్లిం వివాహాలకు ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయలు ఉచితంగా ఆర్థిక సాయం అందచేస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల స్థానిక గోరంట్ల మండల ముస్లిం, మైనార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీకి ఎల్లవేళలా కష్టపడి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తామని, బికె పార్థసారధిని మా నియోజకవర్గంలో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అజంతుల్లా, ఫిరోజ్‌బాష, నయాజ్, బాబుఖాన్, అమానుల్లా, రఫిక్, షామీర్, హుస్సేన్, మహాబాష, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్ఎస్‌లో చోరీ - నగదు అపహరణ



చోరీ జరిగిన దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గుత్తి ఆర్ఎస్‌లోని చంద్రప్రియనగర్‌లో నివాసం వుంటున్న విశ్రాంత రైల్వే ఉద్యోగి మల్లికార్జున ఇంటిలో చోరీ జరిగింది. తన సొంత పనుల నిమిత్తం రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లి శనివారం రాగా చోరీ వెలుగుచూసింది. గుర్తుతెలియని వక్తులు లోనికి చొరబడి ఇంటిలో బీరువాలో వున్న 40 వేల రూపాయల నగదుతో పాటు 4 తులాల బంగారాన్ని చోరీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రిప్ సౌకర్యానికి సచివాలయ ఉద్యోగులు, వీఆర్ఓలు సహకరించాలి

**అగళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గత మూడు సంవత్సరాలుగా అగళి మండాలనికి డ్రిప్ సౌకర్యమే లేదు. పండ్ల తోటల రైతులు, ఇతర పంటలు సాగుచేసేవారు డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు, రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్‌సౌకర్యం కల్పించాలని పట్టుమని 10 మందికి కూడా మూడేళ్లలో ఈ సౌకర్యం కల్పించలేదని తెలపడంతో శుక్రవారం రోజు ఏపి ఎంఐపి పిడి సుదర్శన్ అగళి మండలంలో ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేసి అవసరమై, అర్హులైన రైతులకుఎంత మందికైనా డ్రిప్ సౌకర్యంకల్పిస్తామని పిడితెలిపారు. అది 20 రోజుల్లో రైతులు వారికి సంబంధించిన డాక్యుమెంట్లు 1బి, ఆధార్, బాద్యంకు ఖాతా, స్కెచ్‌లు వీటన్నింటినీ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం రిజిస్ట్రేషన్ నెంబర్‌ను డాక్యుమెంట్లనుఅప్‌లోడ్ చేస్తేరైతులకు డ్రిప్ మంజూరు అవుతుందన్నారు. ఇక్కడకొసమెరుపు ఏమిటంటే రైతు భరసా కేంద్రాల్లో, సచివాలయాల్లో డ్రిప్ సౌకర్యంకోసం వెళ్లిన రైతులకు సంబంధిత సచివాలయ రైతు భరోసా ఉద్యోగులు రిజిస్ట్రేషన్‌చేయాలని, వీఆర్‌ఓలు, రైతులకుసంబంధించి 1బిలు స్కెచ్‌లను సరైన వేళకు ఇస్తేనే ఇవిమంజూరుఅవుతాయని పిడి తెలిపారు. వీఆర్‌ఓలు, సచివాలయ ఉద్యోగులు ఒకరికొకరు ఉమ్మడిగా సహకరించుకుని రైతులకు ఇబ్బందులు లేకుండా ఈ సౌకర్యంకల్పించాలని పిడి.సుదర్శన్ తెలిపారు.

## రెండు లారీలు ఢీ - ఒకరికి గాయాలు



వాహనాలు ఢీ కొన్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గుత్తి – తాడిపత్రి రహదారి నడుమ ఎంగిలిబండ సమీపంలో శనివారం సిమెంట్ లారీని ఐచర్ ఢీ కొనడంతో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. నిలబడివున్న లారీని తాడిపత్రి వైపు వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో డ్రైవర్ అయూబ్ ఖాన్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానిక చికిత్స అనంతరం అనంతపురంకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్. మరువపల్లిలో ఉచిత వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలునిర్వహిస్తున్న వైద్యులు

**రొద్దం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్. మరువపల్లి గ్రామంలో 104 డాక్టర్ సి. సోమశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో 40 మందికి బిసి. షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదు మందికి బిపి, షుగర్ నిర్ధారణ కావడంతో ఉచితంగా నెలకు సరిపడు మందులు ఉచితంగా అందజేశారు. వాతావరణపరిస్థితుల ప్రభావంతో సీజనల్ వ్యాధుల పట్ల సోకకుండా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య సూచనలు,సలహాలు తెలియజేశారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏంపిహెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ గిరినాథ్‌రావు, ఎంఎల్‌పిహెచ్ ఐశ్వర్య, ఆరోగ్య సిబ్బంది, ప్రభాకర్, రూప, ఆశ కార్యకర్త శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ మృతి



మృతి చెందిన డ్రైవర్

**గుత్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ సమీపంలోని వన్నెదొడ్డి దాబా వద్ద తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ నుండి చెన్నైకి వెళుతున్న లారీ డ్రైవర్ దాబా వద్ద భోజనం కొరకు వాహనం ఆపాడు. చేతులు కడుక్కునే సమయంలో వున్న ఫలంగా రక్తపువాంతులు వచ్చి కిందపడిపోయాడు. పరిశీలించిన డాక్టర్లు అతను మృతి చెందినట్లు గుర్తించారు. సదరు డ్రైవర్ తమిళనాడుకు చెందిన పల్లేవాల్‌గా అతని వద్ద వున్న రికార్డులను బట్టి గుర్తించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ ఆదెమ్మ మృతి

**-నివాళులర్పించి పరామర్శించిన టిడిపి శ్రేణులు**



ఆదెమ్మ భౌతిక కాయాన్ని నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు

**రొద్దం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలం లోని కల్లుకుంట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఉప్పర నరసింహప్ప భార్య ఆదెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్నటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, నీరుగంటి చంద్రశేఖర్, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీఎంపిపి నరసింహులు, మాజీ సర్పంచ్ గోపాల్, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, హనుమంతరాయుడు, అక్బర్, నారాయణప్ప, వెంకటేష్, నరసింహమూర్తి, చిరంజీవి, అనిల్, శీనా, బాబు, ఇతర నాయకులు ఉప్పర నరసింహప్ప ఇంటికి వెళ్లి మృతురాలు ఆదెమ్మ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా నరసింహప్ప కుటుంబానికి టిడిపి పార్టీ తాము అండగా ఉంటామని అధైర పడవద్దని బరోసా ఇచ్చారు.

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175 / 175 లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి....**కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఎన్నికల హామీలు పూర్తిచేసి ఎన్నికలకు వెళ్లలేదన్నారు. వైసిపి బిసిల పక్షపాతి అని 80 వేల మందికి పదవులు కట్టబెట్టిన ఘనత తమ పార్టీకే చెందుతుందన్నారు. చిన్నచిన్న విషయాలను బూతద్దంలో చూపిస్తూ ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యకర్తలు వాటిని నమ్మవద్దని కోరారు. గడిచిన రెండు సంవత్సరాల కరోనా సమయంలో కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగించిందని గుర్తు చేశారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి పేరు చెబితే ఆరోగ్యశ్రీ, జగన్‌మోహన్‌రెడ్డి పేరు చెబితే నవరత్నాలు గుర్తుకు వస్తాయని చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్కటి గుర్తుకు రాదన్నారు. పచ్చ మీడియా ఎంత ప్రయత్నించినా చంద్రబాబు ముఖ్యమంత్రి కాలేడన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధికంగా 50 వేల మెజార్టీ ఇచ్చి తనను ఆశీర్వదించారని ఇక ముందు కూడా అంతకు మించి మెజార్టీ ఇవ్వాలన్నారు. తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు జరిగి వుంటే క్షమించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపి తలారి రంగయ్య, చిత్తూరు ఎంపి రెడ్డప్ప, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, చిత్తూరు జెడ్‌పిచైర్మన్ గోవిందప్ప, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గం పరిశీలకులు కె.జె కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ధర్మస్థలం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో... చిన్నముష్టూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కుటుంబం దుర్మరణం



మృతుల కుటుంబం (ఫైల్‌ఫోటో). ఫోటోలో ఉన్న బాలుడు ఇంటివద్దే ఉండటంతో సురక్షితంగా మిగిలాడు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

**మొదటి పేజీ తరువాయి...** గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కుటుంబం దుర్మరణం పాలైంది. మృతుల బంధువులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే... చిన్నముష్టూరు గ్రామానికి చెందిన విశ్రాంత ట్రాన్స్‌కో ఉద్యోగి మాసినేని శ్రీరాములు, మీనాక్షమ్మ దంపతుల కొడుకైన మాసినేని శ్రీకాంత్ (35) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో శ్రీకాంత్ తన భార్య ప్రతీక్ష (32), కుమార్తె గమ్య (3)తో కలిసి తన కారులో ధర్మస్థలం వెళ్లి శ్రీ మంజునాధస్వామి దర్శించుకొని బెంగళూరుకు వెళుతుండగా ధర్మస్థలంకు దాదాపు 7 కిలోమీటర్ల దూరంలో నెల్లికార్‌వద్ద వారు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వచ్చిన ధర్మస్థలంకు వెళుతున్న ప్రైవేటు బస్సు బలంగా ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురూ మృతి చెందారు. మూడ్‌బిరిడి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శ్రీకాంత్‌కు ఏడాది వయసుగల కుమారుడు కూడా ఉండగా ధర్మస్థలంకు అతన్ని పిలుచుకొని వెళ్లకుండా అవ్వా తాతలవద్ద వదిలి వెళ్లడంతో అతను ఈ ప్రమాదం నుండి తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఈ హృదయ విధారకమైన ఘటన గూర్చి తెలియగానే చిన్నముష్టూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను చిన్నముష్టూరు తెస్తారా లేదా అన్న విషయమై స్పష్టత కరువైంది.



ప్రమాదానికి కారణమైన ప్రైవేటు బస్సు →

## జగన్ లాంటి ముఖ్యమంత్రి దేశంలోనే లేరు..!



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**ఈ కార్యక్రమాలు నిర్వహించడం లేదని మంత్రి హితవు పలికారు.

**వర్గాలు, విభేదాలు లేవు..మనమంతా జగన్ వర్గమే: ఎమ్మెల్సీ**

పార్టీలో వర్గాలు, విభేదాలు లేవని మనమంతా వైసీపీ కుటుంబమని అందరూ జగన్ వర్గమేనని ఎమ్మెల్యే వై.శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లక్షల కోట్లు అప్పు చేశారని ఆయన దేనికోసం ఖర్చు పెట్టారో కూడా తెలియదన్నారు. జగన్ అప్పులు చేసినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రతి పైసా ఖర్చు చేస్తున్నారని కళ్లముందరే కనబడుతోందన్నారు. చంద్రబాబు వేలకోట్ల రూపాయలు దోపిడి చేశారని ఏరోజూ ప్రజల గూర్చి ఆలోచన చేయలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నాడు రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల భూములు కొనగోలు చేశారని, నేడు జగన్మోహన్‌రెడ్డి 30 లక్షలకు పైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నారన్నారు. ఉరవకొండ ప్రాంతంలో మహిళలు, మైనార్టీలు, చేనేతలకు ఉపాధి అవకాశాలు లేవని రాయదుర్గం తరహాలో గార్మెంట్స్ పరిశ్రమ పెట్టాలన్నారు. నియోజకవర్గంలో పార్టీను గెలిపించుకోవడమే మన లక్ష్యమన్నారు.

**గడప గడపకు మన ప్రభుత్వం సాహసోపేతమైన కార్యక్రమం: విశ్వ**



కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ఎంతో సాహసోపేతమైన నిర్ణయమని ప్రజలకు మంచి చేశారు కాబట్టే సీయం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు వద్దకు పంపుతున్నారని ఈ కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీను తిరుగులేని అత్యంత బలీయమైన శక్తిగా మార్చడానికి జగన్ దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ప్రజలవద్దకు వెళ్లి మీకేం కావాలని అడగటం సామాన్యమైన విషయం కాదన్నారు. నియోజకవర్గానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో 1,600 కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాయన్నారు. హంద్రీనీవా ద్వారా లక్ష ఎకరాలకు నీటిని అందించడానికి, భూసేకరణ, పెండింగ్ పనుల పూర్తీకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఆమిద్యాల–రాకెట్ల లిఫ్టుకు భూసేకరణ పూర్తీ అయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేశవ్ కులాలను రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకొంటున్నారని విమర్శించారు.

**ఉరవకొండలో పార్టీను గెలిపించుకొని జండా ఎగురవేద్దాం: ఎంపీ**

ఉరవకొండలో పార్టీను గెలిపించుకొని వైసీపీ జండాను ఎగురవేద్దామని ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా 1.8 లక్షల కోట్ల రూపాయలకు ప్రజలకు పారదర్శకంగా అందించిన ఘనత సీయం జగన్‌కే దక్కుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో టీడీపీ పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసం చేసిందన్నారు. నాడు జన్మభూమి కమిటీలు ప్రజలను దోపిడీ చేశాయని, లంచం లేకుండా ఏ ప్రభుత్వ పథకం కూడా ప్రజలకు చేరని పరిస్థితులు చూశామన్నారు. నేడు నూటికి నూరుశాతం పారదర్శక పాలనలో సచివాలయాలతో ప్రభుత్వం ప్రజలకు చేరువైందని, నాడు–నేడు ద్వారా విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత లభిస్తోందన్నారు.

**సీయం జగన్ సామాజిక, సమన్యాయం పాటిస్తున్నారు:**

సీయం జగన్ సామాజిక న్యాయం, సమన్యాయం పాటిస్తున్నారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. మన జండా వైసీపీ జండా అని మన అజెండా 175 సీట్లు గెలవడమన్నారు. ఉరవకొండలో వైసీపీను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో పార్టీను గెలిపించుకోవడమే మన ముందున్న లక్ష్యమన్నారు. టీడీపీ చేస్తున్న జిమ్మిక్కు రాజకీయాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల వైసీపీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరక్టర్లు, పీఏసీఎస్‌ల ఛైర్మెన్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

04ATP10_04ATP10.qxd 10-12-2022 PM 10:39 Page 1



## అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలు గుర్తుకు రాలేదా చంద్రబాబు..

### - ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకున్న చరిత్ర చంద్రబాబుది - మైనార్టీల సంక్షేమం వైఎస్ కుటుంబంతోనే సాధ్యం - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అధికారంలోకి వస్తే మైనార్టీలకు పెద్ద పీట వేస్తా అంటున్న చంద్రబాబు నాయుడు గతంలో 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు గుర్తింపు ఇవ్వలేకపోయారని నగర మేయర్‌మహ్మద్ వసీం ప్రశ్నించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మేయర్ మహ్మద వసీం ముస్లిం మైనార్టీ కార్పోరేటర్లతో కలిసి శనివారం విలేకర్లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొన్నూరులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనార్టీ సదస్సులో ప్రతి పక్ష నేత చంద్రబాబు నాయుడు టిడిపి అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీలకు మంత్రిమండ లిలో ప్రాధాన్యత కల్పిస్తా.. నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తా అని చే సిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీమంత్రిగా పల్లె రఘునాథరెడ్డికి ఇచ్చినప్పుడు మైనార్టీలు గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నిం చారు. చంద్రబాబు నాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ముస్లిం మై నార్టీ ప్రజలు వై ఎస్ఆర్ సిపికి అండగా నిలుస్తారని ఆయన స్ప ష్టం చేశారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ంలో 175 స్థానాల్లో వైఎస్ ఆర్‌సిపి విజ యం సాధించి మరో మారు ము ఖ్య మంత్రిగా



సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ మహ్మద్ వసీం

వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపడుతారని మేయర్ వసీం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పో రేటర్లు సైఫుల్లా బేగ్, రహంతుల్లా, బాబాఫకృద్దీన్, ఇషాక్, లాలూ, నాయకులు దాదు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక ఆశయ సాధనకు పునరంకితం

### - రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి పిలుపు

### - ఘనంగా జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

ఐఎస్ఓ గుర్తింపుపొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆశయాల సాధనకు పునరంకితం కావాలని రాష్ట్రక మిటీ అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీశ్రీ కళావేదిక అంనతపురం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్స వం స్థానిక పివికెకె పిజి కాలేజి కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు హాజరై జిల్లా నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. విశిష్ట అతిథిగా లలిత కళాపరిషత్ కార్యదర్శి, సీనియర్ న్యాయ వాది గాజుల పద్మజ, గౌరవ అతిథిగా బిసిఆర్పిఎస్‌రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్, ఆత్మీయ అతిథిగా అనంత సాహితీ ప్రస్థానం ట్రస్టు చైర్మన్; సాహిత్యపరుడు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జిల్లాక మిటీ అధ్యక్షులు ఇ.గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి టివి.రెడ్డి, ఉపాధ్యక్షులు పెం డ్లూరి ఆంజినేయులు, కె.అల్తాఫ్, మహిళా కార్య దర్శి ఎస్.వి.ఎన్. సత్యవాణి, జిల్లా కార్యదర్శిలు ఎన్.లీలామ నోహర్, డి.కుళ్లాయ ప్ప, బంగి రాగేష్‌బాబు, తది తరులు ప్రమాణ స్వీకారం చేశారు. తమపై నమ్మకంతో అవకా శం కల్పించిన చైర్మన్ డాక్టర్ కత్తిమండ



ప్రమాణ స్వీకారం జిల్లా నూతన కమిటీ నూతన కమిటీ సభ్యులు

ప్రతాప్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు. కళలు, సాహిత్యం, సాంస్కృతిక రంగాలలో యువతరం ప్రోత్సాహం కోసం శక్తి వంచన లేకుండా పాటుపడతామన్నారు. ఇప్పటికే 112 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు నిర్వహించిన ఘనత శ్రీశ్రీ కళావేదిక సొంతమన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. సామాజిక స్పృహతో కవితావస్తువులు ఎంచుకోవడమే కొత్తదనం అన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గాండ్లపెంట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

స్థానిక వైసిపి నాయకులు స్కూల్ కమిటీ చైర్మెన్ హరిప్రసాద్ రెడ్డి నూతనంగా నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల సింగిల్ విండో అద్య క్షులు ఎస్‌పి హైదర్‌వలి ఇటీవల హార్ట్‌స్టంట్ వేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ఎస్‌పిహైదర్‌వలి ఇం టికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒక డాక్టర్‌గా ఆ యన హైదర్‌వలికి ఆరోగ్య సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, భా స్కర్‌రెడ్డి, పోలింగ్ బూత్ మేనే జర్ గజ్జల రవీంద్రారెడ్డి, బిసి సెల్ నరసింహ గౌడ్, ఎంపిటి సి సభ్యులు మహమ్మద్‌ఇక్బా ల్, సర్పంచ్ తనయుడు యూ నస్, సికిందర్, సోషల్‌మీ డియా ప్రతినిధి సూర్యశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## రాబోయేది టిడిపి ప్రభుత్వమే

### జగన్ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలన్నీ తిరిగి పునరుద్ధరిస్తాం

### - చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసిన టిడిపి నాయకులు

పామిడి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలన్నింటినీ చంద్రబాబునాయుడు తిరిగి పునరుద్దరిస్తారని ఆపార్టీ పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారాన్ని చేపట్టిన వెంటనే దుల్హాన్ పథకంతో పాటు టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను తిరిగి ప్రారంభించి అమలు చేస్తామని ప్రకటించిన చంద్రబాబునాయుడుకు శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆపార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి పాలనలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రజాభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేయటం ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ అధికారాన్ని చేపట్టగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేయటం ధుర్మార్ఘం అన్నారు. దనార్జనే ద్యేయంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డి పథకాల పేరుతో ఆర్థిక వ్యవస్థను అస్థవ్యవస్థంగా మార్చివేయటం ద్వార రాష్ట్రం అప్పుల ఊభిలో కూరు కుపోయి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారై ందన్నారు. వైసీపీ జిమ్మికులు ఇక సాగవని



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

భవిష్య త్తు టిడిపిదేనని చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టి జగన్మోహన్‌రెడ్డి రద్దు చేసిన పథకాలన్నింటినీ తిరిగి ప్రారంభిస్తారని వెల్లడించారు. సమావేశంలో బాబావలి, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే జగనన్న ముఖ్య లక్ష్యం

### - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే తదితరులు

గార్లదిన్నె, డిసెంబర్ 10 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధి లోని ఎంపిఆర్ డ్యాంలో చేప పిల్లలను వదిలే కార్యక్ర మం లో శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధానమ ంత్రి మత్స్య సాగుయేజన మిషన్ ఫింగర్లింగ్స్ పథకం ద్వారా 4లక్షల 95వేలు చేప పిల్లలను ఎంపిఆర్ డ్యాంలో మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శాంతితో కలిసి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వదిలారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేం ద్రరెడ్డి, ఎంపిపి వెంకట నారాయణ, లక్ష్మినారాయణ, తహశీల్దారు ఉషా రాణి, ఎంపిడిఓ విజయ్ భాస్కర్, ఫిషరీస్ డెవలప్‌ఎంట్ ఆఫీసర్ హెచ్‌ఎస్ ఆసీఫ్, ఫిషరీ స్టాఫ్, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## సర్దుబాటు టీచర్లను రిలీవ్ చేయండి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఏ ఒక్క ఉన్నత పాఠశాల కూడా సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు లేకుండా ఉండకూడదని ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దుబాటు చేసినట్లు విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సర్దుబాటులో భాగంగా 207 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను,63 మండలాల పాఠశాలసహాయకులను వివిధ పాఠశాలలో అవసరమున్న చోట సర్దుబాటు చేయడంజరిగింది. పని సర్దుబాటు చేసిన ఉపాధ్యాయుల జాబితాను మీకు మెయిల్ చేయడంజరిగంది. కావున మీరు మీ మండలాలకు సంబంధించిన పని సర్దుబాటు జాబితా యందలి ఉపాధ్యాయులను ఆదివారం రిలీవ్ చేసి సోమవారం నాటికల్లా ఆ ఉపాధ్యాయులకు కేటాయించిన పాఠశాలలో జాయిన్ అయ్యేటట్టు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది.

## శివాలయంలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

### - శరణగోశతో మారుమ్రోగిన దేవాలయం



పడిపూజలో అయ్యప్ప భక్తులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం నగరంఒలని మొదటిరోడ్డుకాశీ విశ్వేశ ్వర కోదండ రామాలయంలో శనివా రం అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా అయ్య ప్ప శరణగోశతో శివాలయం మారుమ్రోగింది. గురుస్వా ములు నగర పాలకసంస్థ కోఆ ప్షన్ సభ్యులు గంగన్న లక్ష్మిరెడ్డి, శ్రీనివాస చౌదరి ఆధ్వర్యం లో ఘనంగా పడి పూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడినిసర్వాంగ సుందరంగా తయారు చేసి మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్య ప్పస్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భయజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వా ములు లక్ష్మిరెడ్డి, శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ.. మనసును శరీరాన్ని సన్మార్గం లోకి మళ్లించే దీక్ష మండల దీక్ష అన్నారు. జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా శబరిమలై యాత్రనిర్వహించాలని వారు సూచించారు. అనంతరం పెద్ద ఎత్తున అయ్యప్పలకు భోజనకార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల దారులు శ్రీనివాసులు, హరిబాబు, కెజి.ప్రసాద్, నాగరాజు, ప్రకాష్ నాయుడు, అరుణ్, ఆదినారా యణయాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల అవగాహన ర్యాలీ

ఎస్కేయూ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్స వం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించి మానవ హక్కులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య డి.మురళీధర్‌రావు, బిఈడి కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సదాశివరెడ్డి, డాక్టర్ చాగంటి రామిరెడ్డి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య డి.మురళీరావు మాట్లాడుతూ.. మనిషి జాతి, మతం, లింగం, వర్ణం, భాష, రాజకీయ పరంగా ఇతరులతో సంబంధం లేకుండా మనిషిగా మనిషికి ఉన్న హక్కులను తెలుసుకోవడానికి ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదిని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్స వంగా జరుపు కోవాలని నిర్ణయించారు. కావున మనిషి తన యొక్క హ క్కులను తెలుసుకోవాలని పేర్కొ న్నారు. అలాగే ఐక్య రాజ్య సమి తి 2022 సంవత్సరానికిగాను అందరికీ గౌరవం, స్వేచ్ఛా, న్యా యం అనే నేపథ్యాన్ని తీసు కురావటం జరిగింది. కావున ప్ర తి ఒక్కరూ తమ తమ హక్కు ల ను




అంతర్జాతీయ మానవ హక్కుల అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తెలుసుకుని, ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## మాండూస్‌నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మాండూస్ తుఫాన్ తీరం దాటిన పరిస్థితుల్లో ఈ రోజు, రేపు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశముంది. కుంటలు, చెరువులు, వాగులు, పొంగి ప్రవహించే అవకాశముందని, అటువైపుగా ప్రజలెవ్వరినీ వెళ్లనీయకుండా ఆయా ప్రదేశాలలో పికెట్లుఏ ర్పాటు చేయాలి, రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి, ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీసులకు,పోలీస్ కంట్రోల్‌రూమ్ నెంబర్08554-275333కు సమాచారం అందజేసేలా ప్రజల్ని సమాయత్తం చేయాలన్నారు.

## ధైర్యంగా ఉండండి తల్లీ

### రోడ్డు ప్రమాదంలో బుల్లే విజయ్‌కుమార్ మృతి

### .. తల్లిదండ్రులను ఓదార్చిన ఎమ్మెల్యే తో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఓదార్చుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)

చెట్టంత కొడుకు కానరాని లోకా లకు వెళ్తే ఆలోటు తీర్చలే నిది ఉన్న ఒక్క గానొక్క కొడుకు ఇలా అర్థాం తంగా తనువు చాలించడం అత్యంత బాధకారం. ధైర్యంగా ఉండండి తల్లీ అంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి అనంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి చెందిన బుల్లే అజయ్ కుమార్ తల్లిదండ్రులను ఓదార్చారు. శనివారం శివారు పంగల్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అజయ్ కుమార్ మృతి చెందాడనే సమాచారం అందుకున్న ఎమ్మెల్యే వెంటనే స్థానిక నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి పోస్టు మార్టం ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. మృతదేహాన్ని ఇటుకల పల్లి గ్రామానికి తీసుకు రాగానే ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి మృతుడు అజయ్‌కుమార్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు భవాని, గంగాధర్‌లను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు అన్ని విధాలా మనోధైర్యం నింపాలని ఆకాంక్షించారు. మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.

## మార్క్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక సాయినగర్‌లోని మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్‌డైరెక్టర్ రాకేష్ మాట్లా డుతూ.. 50 ఏళ్ల పురుషుడు ఉదయం వేరొక చోట నడుము, వెన్నెముఖ శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అతను అదే రోజు రాత్రి 8:30 గంటలకు తీవ్రమైన రెట్రోస్టెర్నల్ ఛాతి నొప్పితో తమను సంప్రదించినట్లు డాక్టర్లు తెలిపారు. ఇసిజి తీయగా తీవ్రమైన ఐడబ్ల్యూఎంఐని చూపించి ఆపరేషన్ తర్వాత థ్రాంబోలిసిస్ విరుద్దంగా ఉన్నందున ప్రాథమిక పిఐసి చికిత్సకు ఎంపిక చేసి వైద్యం అందించారు. తీవ్రమైన అంజినా, వెన్నునొప్పితో అతను పడుకోలేకపోయాడు. ప్రాథమిక పిసిఐ నుంచి ఎల్‌సి ఎక్స్ వరకు (స్టెంటింగ్) పూర్తయింది. పిటి స్థిరమైన స్థితిలో 48 గంటల్లో డిశ్చార్జ్ అయ్యారు. డాక్టర్ మాట్లాడుతూ.. తాము మార్క్‌క హార్ట్ ఇన్స్ ట్యూట్‌లో ఏదైనా కార్డియాక్ ప్రొసీజర్ చేయడానికి ఇన్‌ఫ్రా స్ట్రక్చర్, ఇంట్లో క్రిఇకల్ కేర్ టోమ్‌ని కలిగి ఉన్నామన్నారు. ఏదైనా సంక్లిష్టమైన పరిస్థితిని నిర్వహించడానికి తమ






స్టెంట్ వేసిన దృశ్యం



శస్త్ర చికిత్స అనంతరం వైద్యులతో పేషంట్

బృందం 24/7 అందుబాటులో ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితి ఏదైనా తలెత్తితే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలు చేయడంలో ఇంటర్నేషనల్‌కార్డియాలజిస్ట్ డాక్టర్‌కిరణ్ కుమార్‌రెడ్డి, ఆడియోతో రాసిస్ సర్జన్ ఓగి చౌదరి, ఇంటెన్సివిస్ట్ డాక్టర్ స్వర్ణలత పాల్గొన్నారని వెల్లడించారు.

## టెన్నిస్ అండర్-14 సెలక్షన్ విద్యార్థులు



ఎన్నికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్‌లో భాగంగా శనివారం జరిగిన టెన్నిస్‌సె లక్షన్స్‌లో సెలెక్ట్ అయిన అండర్ 14 విద్యార్థిని విద్యా ర్థులు గర్ల్ ్స జోష్ ప్రియారెడ్డి, అలియా, గీతిక, ప్రణీత, రితియ, బాయ్స్ కౌశల్, హరీష్, నందన, సుకృత్, ప్రకాష్, అండర్17 గర్ల్ ్స నజియా, వైష్ణవి, సాయి హారిక, ప్రణీథ, తన్మ యి., బాయ్స్ రోనాల్డ్ తరుణ్‌తేజ్, చరణ్ దీప్, మహేశ్వర్‌రెడ్డి, గుణశేఖర్ ఈ కార్యక్రమంకు టోర్నమెంట్ డైరెక్టర్‌ఎల్. నాగరాజు, మురార్జీ యాదవ్, మలోబన్న, టెన్నికస్ అకాడమీ కోచ్ నారాయణ పాల్గొన్నారు.

## సాయిట్రస్టు ఆధ్వర్యంలో అంధుల కళ్యాణం

### - హాజరైన మేయర్, డిప్యూటీమేయర్

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

వారిద్దరూ అనాథలు, అంధులు కూడా బాజాబజంత్రీలు, వేదమంత్రాలు విచ్చే సిన ఎంతో మంది అతిథులు, అంధుల మధ్య వారిద్దరిని ఒక్కటి చేసింది సాయిట్రస్టు. వివరాల్లోకి వెళితే తమ్మేపల్లి గ్రామం, రాయదుర్గంకు చెందినటువంటి రామకృష్ణ పుట్టుకతోనే అంధుడు డిగ్రీ వరకు చదు వకునికేంద్ర ప్రభుత్వం ఇఎస్ఐసి సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉడేగోళం, రాయదుర్గంకుచెందిన పార్వతి కూడా అనాధ, అంధురాలు వీరిద్దరికి వివా హం చేపించమని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ (ఎన్ఎఫ్‌బి) వారు అభ్యర్థి ంచగా వారి సహకారంతో శనివారం సాయిట్రస్టు ఆధ్వర్యంలో తపోవనంలోని చిన్మయ జగదీశ్వరాలయంలో అభిజిత్ లగ్నంలో వధువు తరు పున కుంజేటి ప్రకాష్, శైలజా దంపతులు, వరుడు తరుపున ప్రభాకర్ దంపతులు పెద్దలుగా మానూరు నాగరాజు, హ రికృష్ణ శర్మ స్వామి ఆధ్వ ర్యంలో సం ప్రదాయ పద్ధతిలో వివాహం నిర్వహిం చా రు. ఈ కార్యక్ర మానికి ము ఖ్య అతిథులుగా నగర మేయర్ వ సీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అనంతపు రం టౌన్ బ్యాంకు ప్రెసిడెంట్ జెఎల్ మురళీధర్, చిన్మయ మిషన్ ఆత్మ విధానంద, వైఎస్ఆర్ సిపి యాలేరు నాయకురాలు శ్రీలతా అంతోని రెడ్డి, అనంతపురం గంటశాల పాలసముద్రం నాగరాజు తది తరులు పాల్గొని



వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ఇటువంటి ఆదర్శ వివాహం చేయడం అభినందనీయమం అన్నారు.